


Regd.No : AP-03-0000025

# సింహగర్జన

www.simhagarjana.com




ప్రచురణ : పిఠాపురం సంపుటి : 2 సంచిక : 617 ఎడిటర్ : డా. సునీల్ కుమార్ యాండ్ర శుక్రవారం 19 డిసెంబర్ 2025 పేజీలు : 4 వెల : అమూల్యం

## కార్యకలాపాలు యథాతథం

-: ఇండిగో సీఈఓ

2



## చంద్రబాబు గ్రాఫ్ పడిపోతోంది: జగన్

-కోటి సంతకాల ఉద్యమం చారిత్రక విజయం అన్న జగన్
-మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అతిపెద్ద స్కాం అని ఆరోపణ
-ప్రైవేటుకు కాలేజీలిచ్చి జీతాలు ఎలా ఇస్తారని ప్రభుత్వానికి ప్రశ్న
-కూటమి పాలనలో సంక్షేమ పథకాలు రద్దు చేశారని విమర్శ

చంద్రబాబు ప్రభుత్వంపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 'కోటి సంతకాల ఉద్యమం' చారిత్రక విజయం సాధించిందని, ఇంత పెద్ద సంతకాల ఉద్యమం దేశ చరిత్రలోనే జరగలేదని అన్నారు. ముఖ్యంగా, మెడికల్ కాలేజీలను ప్రైవేటుకు కట్టబెట్టడం అతిపెద్ద స్కాం అని ఆయన ఆరోపించారు.

పార్టీ ముఖ్య నేతలతో ఈరోజు సమావేశమైన ఆయన మాట్లాడుతూ... "ప్రైవేటుకు కాలేజీలు ఇచ్చి, మళ్లీ రూ.120 కోట్ల ప్రజాధనాన్ని జీతాల కింద ఎలా ఇస్తారు? ఇంతకంటే పెద్ద స్కాం ఉంటుందా?" అని ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఈ ఉద్యమంలో భాగంగా కోటి 4 లక్షల 11 వేల 136 మంది సంతకాలు చేశారని, ఇది ఒక చరిత్ర అని పేర్కొన్నారు. ఉద్యమాన్ని విజయవంతం చేసిన గ్రామస్థాయి కార్యకర్త నుంచి ప్రతి ఒక్కరికీ ఆయన అభినందనలు తెలిపారు.



2




Sreemitra TOWNSHIPS PVT. LTD.
NCD NIKHILA CONSTRUCTIONS AND DEVELOPERS
MUKUNDA JEWELLERY
BHAMA EMPORIO
VIYARA 925 SILVER JEWELLERY



## చంద్రబాబు నాయుడుకి పురస్కారం రాష్ట్రానికి గర్వ కారణం

అమరావతి, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 18 :
రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎకనమిక్ టైమ్స్ సంస్థ 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' పురస్కారాన్ని ప్రకటించడం సంతోషదాయకమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వ శైలి ఎంతో స్ఫూర్తినిస్తుందన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం, నవతరం భవిష్యత్తు కోసం ఆయన అమలు చేస్తున్న పాలన విధానాలు, పారిశ్రామికవృద్ధికి చేపడుతున్న సంస్కరణలు కచ్చితంగా సత్ఫలితాలనిస్తాయన్నారు. ఆయనకు దక్కిన ఈ అవార్డు రాష్ట్రమంతటికీ గర్వ కారణంగా భావిస్తున్నానని, ఈ పురస్కారం ద్వారా రాష్ట్రానికి ఒక బ్రాండ్ ఇమేజ్ వస్తుందన్నారు.

## ప్యాకేజ్డ్ ఫుడ్‌పై పిల్ కొట్టివేత..

### అది ధనికుల భయమన్న సుప్రీంకోర్టు

-ప్యాకేజ్డ్ ఫుడ్‌పై దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యం కొట్టివేత
-ఇది పట్టణ ధనికుల భయమంటూ సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్య
-దేశంలో చాలామందికి కనీసం నీళ్లే దొరకవన్న ప్రధాన న్యాయమూర్తి
-డబ్ల్యూహెచ్ఓ ప్రమాణాలు పాటించాలంటూ దాఖలైన పిటిషన్



2

ప్యాకేజ్డ్ ఆహార పదార్థాలు, తాగునీటిలో ఉండే క్యాన్సర్ కారక రసాయనాల పరిమితులపై ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔణూ%) ప్రమాణాలను అమలు చేయాలని కోరుతూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) సుప్రీంకోర్టు గురువారం కొట్టివేసింది. ఈ సందర్భంగా ఇది 'పట్టణ ధనికుల భయం' అంటూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# ప్యాకేజ్డ్ ఫుడ్‌పై పిల్ కొట్టివేత..

ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లు, ఫుడ్ ప్యాకేజింగ్ నుంచి వెలువడే యాంటిమొనీ, డీఈహెచ్‌పీ వంటి రసాయనాలపై భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (%ఖీూూూ×%) నిర్దేశించిన నిబంధనలను పిటిషన్‌లో సవాలు చేశారు. వాటి స్థానంలో డబ్ల్యూహెచ్‌ఓ ప్రమాణాలను అనుసరించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

విచారణ సందర్భంగా సీజేఐ మాట్లాడుతూ.. దేశంలోని వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాలని పిటిషనర్‌కు సూచించారు. "దేశంలో చాలా ప్రాంతాల్లో ప్రజలకు కనీసం తాగడానికి నీళ్లే దొరకడం లేదు. గాంధీజీ భారతదేశానికి వచ్చినప్పుడు పేద ప్రాంతాల్లో పర్యటించారు. ముందు పిటిషనర్‌ను అలాంటి ప్రాంతాలకు వెళ్లమనండి, అప్పుడు అసలు భారతదేశం అంటే ఏంటో ఆయనకు తెలుస్తుంది" అని ఘాటుగా వ్యాఖ్యానించారు.

ఎఫ్ఎస్ఎస్ఏఐ నిర్దేశించిన ప్రమాణాలు చట్టవిరుద్ధమని, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్, 2006లోని సెక్షన్ 18 ప్రకారం అంతర్జాతీయ నిబంధనలను పరిగణనలోకి తీసుకోవాలని పిటిషనర్ వాదించారు. యాంటిమొనీ, డీఈహెచ్‌పీ రసాయనాల వల్ల క్యాన్సర్ ముప్పుతో పాటు పురుషుల్లో పునరుత్పత్తి వ్యవస్థపై ప్రభావం పడుతుందని పిటిషన్‌లో పేర్కొన్నారు. కొత్త ప్రమాణాలను రూపొందించే వరకు డబ్ల్యూహెచ్‌ఓ నిబంధనలను పాటించాలని, ఈ రసాయనాల వల్ల కలిగే ఆరోగ్య ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కూడా కోరారు. అయితే, ఈ వాదనలను తోసిపుచ్చిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది



## మొండి బకాయిదారులపై మున్సిపల్ అధికారులు కొరడా

పిఠాపురం, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 18 : పిఠాపురం పురపాలక సంఘ కార్యాలయానికి చెల్లించవలసిన ఇంటి పన్నులు, కుళాయి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు, షాపు రెంటల్స్ చెల్లించవలసిన మొండి బకాయిదారులపై మున్సిపల్ అధికారులు కొరడా గులిపిస్తున్నారు. ఏళ్ల తరబడి ఇంటి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు, చెల్లించలేని బకాయిదారుల ఇంటి కుళాయిలు కట్ చేస్తున్నారు. మున్సిపాలిటీకి పెద్ద మొత్తంలో బకాయిదారులైన క్రిస్టియన్ మెడికల్ సెంటర్ సిఎంసి ఆసుపత్రి వారు రూ.3.5 కోట్లు, షుగర్ ఫ్యాక్టరీ వారు రూ.2.14 కోట్లు బకాయిలు ఉండడంతో వారికి ఆక్యుఫెన్సీ నోటీసు జారీ చేసినట్లు రెవెన్యూ అధికారి వై.వి.మోహనరంగా తెలిపారు. మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ ఆదేశాల మేరకు గురువారం పిఠాపురం పట్టణంలో పలు ప్రాంతాల్లో మొండి బకాయిదారుల ఇంటి కుళాయిలు కట్ చేశారు. మున్సిపల్ కమిషనర్ బి.రాజు సూచన మేరకు బకాయిదారులకు రెడ్ నోటీసులు అందజేసి, స్పందించిన వారిపై కొరడా గులిపిస్తూ ఆదేశాలు అందజేశారు. నవంబర్, డిసెంబర్ నెలలో ఖాళీ స్థలం పన్నులు రూ.25 లక్షలు, ఇంటి పన్నులు రూ.79 లక్షలు, షాపు అద్దిబకాయిలు రూ.47 లక్షలు, కుళాయి పన్నులు రూ.85 లక్షలు, వసూలు చేసినట్లు కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపాలిటీకి చెల్లించవలసిన అన్ని రకాల బకాయిలు తక్షణం చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ కోరారు. బకాయిలు చెల్లించలేని వారి కుళాయిలు తొలగించే కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ బి.తిరుమల, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో విజయవంతం చేయాలి

## మండల వైద్యాధికారిణి డాక్టర్ సంగెపువెంకటలక్ష్మి

తెనాలి జిల్లా ఇన్చార్జి అమృతలూరు మండలం అమత్తలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గురువారంనాడు 21-12-25తేదీఆదివారం జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారిణి డాక్టర్ సంగెపు వెంకటలక్ష్మి అన్నారు. పోలియో చుక్కలు వేయించండి పోలియో మహమ్మారిని తరిమివేయండి , పోలియో చుక్కలు వేయించండి - అంగవైకల్యాన్ని నిరోధించండి, అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరంలో పిల్లలందరికీ పోలియో చుక్కలు తప్పక వేయించాలి అనే నినాదములతో గ్రామ వీధులలో ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి కొన్ని శ్రీనివాసరెడ్డి ఆరోగ్య పర్యవేక్షకులు పుట్టగుంట శ్రీనివాసరావు, ఎంఎల్ హెచ్ పి లు, హెల్త్అసిస్టెంట్ మేకాశంకర ప్రసాద్ ,ఏఎన్ఎంలు ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. బస్టాండు ప్రయాణంలో ఉన్నా కూడా చిన్నారులందరికీ తప్పక పోలియో చుక్కలు వేయించాలని 22 23 తేదీలలో ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయించని వారిని గుర్తించి పోలియో చుక్కలు వేస్తారన్నారు. గ్రామ ప్రజలు చిన్నారుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారిణి డాక్టర్ సంగెపు వెంకటలక్ష్మి తెలియజేశారు.




## కార్యకలాపాలు యథాతథం

దేశీయ విమానయాన సంస్థ ఇండిగో కార్యకలాపాలు తిరిగి సాధారణ స్థితికి చేరుకున్నాయని, సంస్థ ఎదుర్కొన్న గడ్డు దశ ముగిసిందని సీఈఓ పీటర్ ఎల్బర్స్ గురువారం ప్రకటించారు. ప్రస్తుతం రోజుకు 2,200 విమాన సర్వీసులను పునరుద్ధరించినట్లు ఆయన ఒక వీడియో సందేశంలో వెల్లడించారు. ఇటీవల విమాన సర్వీసుల్లో ఏర్పడిన అంతరాయాల నుంచి సంస్థ పూర్తిగా కోలుకుందని స్పష్టం చేశారు.ఈ క్లిష్ట సమయంలో ఇండిగో బృందాలు ఐక్యంగా నిలిచి, కార్యకలాపాలను తిరిగి గాడిలో పెట్టేందుకు ఎంతో కృషి చేశాయని పీటర్ ఎల్బర్స్ ప్రశంసించారు. పైలట్లు, క్యాబిన్ సిబ్బంది, ఎయిర్‌పోర్ట్ సిబ్బంది, కస్టమర్ సర్వీస్ విభాగంతో పాటు ప్రతి ఒక్కరికీ ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇంత తక్కువ సమయంలో సమస్యను అధిగమించడం తమ బృంద స్ఫూర్తికి నిదర్శనమని అన్నారు.ప్రస్తుతం తాము మూడు కీలక అంశాలపై దృష్టి సారించామని సీఈఓ వివరించారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూడటం, సమస్యకు గల మూల కారణాలను విశ్లేషించడం, వ్యవస్థలను పునర్నిర్మించి మరింత పటిష్ఠంగా మారడంపై పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై వస్తున్న వదంతులను నమ్మవద్దని, ఉద్యోగులందరూ తమ విధులను ప్రశాంతంగా నిర్వర్తించాలని కోరారు.సమస్యపై సమగ్ర విశ్లేషణ కోసం బోర్డు ఒక బయటి ఏవియేషన్ నిపుణుడిని నియమించిందని ఎల్బర్స్ వెల్లడించారు. ప్రపంచంలోని ఇతర పెద్ద విమానయాన సంస్థలు కూడా ఇలాంటి సవాళ్లను ఎదుర్కొన్నాయని, వారి అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుని ఇండిగోను మరింత బలోపేతం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఉద్యోగుల అభిప్రాయాలు తెలుసుకునేందుకు తాను, ఇతర ఉన్నతాధికారులు దేశవ్యాప్తంగా పర్యటిస్తామని తెలిపారు




## పరీక్షా ఫలితాలలో విద్యార్థిని విద్యార్థులు మంచి మెరిట్‌ను సాధించండి..

### -డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల..

వెలిగండ్ల, : జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గౌసియా బేగం అధ్యక్షతన విద్యార్థులకు విద్య -పరిజ్ఞానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీఎంఎస్ చైర్మన్ శ్యామల.కాశిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొనటం జరిగినది. తదుపరి విద్యార్థులను ఉద్దేశించి చైర్మన్ శ్యామల కాశిరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు బాగా చదువుకొని పరిజ్ఞానం పెంపొందించుకోవాలన్నారు. త్వరలో జరగబోవు 10 వ తరగతి పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు ఉపాధ్యాయులకు, మరియుతల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగాధర్, తో పాటు ఎంఈఓ లు దాస్ ప్రసాద్, దేవిరెడ్డి. రామిరెడ్డి మండల టిడిపి అధ్యక్షులు కేలం. ఇంద్ర భూపాల్ రెడ్డి, మాజీ టిడిపి అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి పాఠశాల ఉపాధ్యాయులు వెంకటరామయ్య పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబు గ్రాఫ్ పడిపోతోంది: జగన్

చంద్రబాబు గ్రాఫ్ పడిపోతోందని స్వయంగా ఆయనే చెప్పుకున్నారని జగన్ వ్యాఖ్యానించారు. కూటమి పాలనలో రెండు బడ్జెట్‌లు ప్రవేశపెట్టినా ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. తమ హయాంలో అమలు చేసిన ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు భరోసా వంటి పథకాలను రద్దు చేశారని ఆరోపించారు.ప్రైవేటీకరణ అంటే దోపిడీ అని, విద్య, వైద్యం ప్రభుత్వ ఆధీనంలోనే ఉండాలని జగన్ స్పష్టం చేశారు. తాము ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి బతికించామని, కానీ నేడు అన్ని వ్యవస్థలు తిరోగమనంలో ఉన్నాయని అన్నారు. చంద్రబాబు తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి కలెక్టర్లపైకి నెట్టేస్తున్నారని ఆరోపించారు.



# మత సామరస్యంతో స్వాతంత్ర్య సమర యోధులు సాధించిన స్వాతంత్ర్యం : డి.వి.వి.ఎస్. వర్మ

తణుకు, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 18 : స్వాతంత్ర్య సమరంలో స్వాతంత్ర్య సమర యోధులు, పౌరులు మత సామరస్యంతో, సోదర భావంతో మెలిగి, బ్రిటీష్ వారిపై సమరం సాగించి మనకు స్వాతంత్ర్యం తెచ్చారని ప్రముఖ సామాజిక వేత్త, "దారి దీపం" పత్రికా సంపాదకులు డి.వి.వి.ఎస్. వర్మ అన్నారు. బుధవారం రాత్రి స్థానిక సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో సయ్యద్ నశీర్ అహ్మద్ రచించిన "అల్లూరికి (అల్లూరి సీతారామ రాజు) అండగా నిలిచిన ఫజులుల్లా ఖాన్ – షేక్ మదీనా" అనే పుస్తక ఆవిష్కరణ చేసి ఆయన ప్రసంగించారు. స్వాతంత్ర్య సమరంలో విప్లవ మార్గాన్ని అనుసరించిన అల్లూరి సీతారామరాజుకు ఆనాటి బ్రిటీష్ ప్రభుత్వంలో డిప్యూటీ తాసిల్దార్ గా పనిజేసిన ఫజులుల్లా ఖాన్, రిటైర్డ్ పోలీసు అధికారి షేక్ మదీనా ఏ విధంగా సహకరించారో సయ్యద్ నసీరుద్దీన్ అహమ్మద్ తమ పుస్తకంలో చక్కగా ఆధారాలతో వివరించారని డి.వి.వి.ఎస్.వర్మ చెప్పారు. ఈ సందర్భంగా వర్మ రచయితను, పుస్తక ప్రచురణకు ఆర్థికంగా సహాయం చేసిన కాకినాడకు చెందిన సీనియర్ టాక్స్ కన్సల్టెంట్ మరియు సామాజికవేత్త మహమ్మద్ ఇక్బాల్ ఆలీను అభినందించారు. నాటి సమావేశానికి తొలుత డా.బి.రమేష్ చంద్ర బాబు స్వాగతం పలికారు. పుస్తకావిష్కరణ సభకు అసోసియేషన్ అధ్యక్షుడు అల్లూరి కరుణాకర చౌదరి అధ్యక్షత వహించారు. ప్రముఖ సామాజిక వేత్త డా.వి.వి.ఎస్. వర్మ, రిటైర్డ్ ప్రిన్సిపాల్స్ సంకు మనోరమ, బోయపాటి రామలక్ష్మి, ప్రముఖ వైద్యులు డా.హుస్సేన్ అహమ్మద్, డా.రమేష్, చంద్రబాబు, డా. దాట్ల సత్యనారాయణరాజు సభావేదికను అలంకరించారు. ప్రముఖ నేత్ర వైద్యులు డా.హుస్సేన్ అహమ్మద్ మాట్లాడుతూ దేవుని దృష్టిలో మానవులంతా సమానులేనని, ఈ భూమి, విశ్వం భగవంతుని సృష్టి అనీ, ఇవి ఏ ఒక్కరి సొత్తు కాదని వివరించారు. భగవంతుని ఆరాధనకు మనం వివిధ మతాలు ఆచరిస్తున్నామనీ, హిందువులు, ముస్లిములు, క్రైస్తవులు, వివిధ మతస్తులు మత సామరస్యంతో మెలగాలనీ, మత ద్వేషం పనికిరాదని హితవు పలికారు. రిటైర్డ్ ప్రిన్సిపాల్ సంకు మనోరమ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో అహింసా మార్గంలో బ్రిటీష్ వారితో పోరాడిన గాంధీజీతో స్వాంత్ర్య సమర యోధులు, ప్రజలు కుల, మతాలకు అతీతంగా కలిసి పోరాడారని వివరించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజుకు దగ్గర బంధువు అయిన జనతా డాక్టరుగా ప్రసిద్ధులైన డా. దాట్ల సత్యనారాయణ రాజును, "అల్లూరి సీతారామరాజు" ఏక పాత్రాభినయంతో ప్రజానీకాన్ని అలరిస్తున్న రిటైర్డ్ ఆంగ్ల భాష అధ్యాపకులు, టీవీ మరియు సినీ క్యారెక్టర్ ఆర్టిస్ట్ కోట రామ ప్రసాద్ ను దుశ్శాలువా,



పూలమాలలతో డి.వి.వి.ఎస్.వర్మ, సంకు మనోరమ, అల్లూరి కరుణాకర చౌదరి, డా.బి.రమేష్ చంద్ర బాబు, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, అసోసియేషన్ కార్యదర్శి అర్జి భాస్కరరావు, రాష్ట్ర సామాజిక న్యాయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పేరూరి మురళీకుమార్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ చల్లా హైమావతి, తణుకు లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు, ప్రముఖ న్యాయవాది కౌరు వెంకటేశ్వర్లు, రిటైర్డ్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ కొండూరి రామ్ మోహన్ రావు, రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ ఆకెళ్ళ సుబ్రహ్మణ్యం, వాకర్స్ క్లబ్ నాయకులు కోడూరి ఆంజనేయులు, మానవత నాయకులు ఆలపాటి సుబ్బారావు, రోటరీ క్లబ్ నాయకులు అక్కిన కాశీ విశ్వనాథం ప్రభృతులు పాల్గొన్నారు. అసోసియేషన్ కార్యదర్శి మహమ్మద్ స్వాలీహా వందన సమర్పణతో నాటి సమావేశం ముగిసింది.

# పారిశ్రామికవేత్తల తయారీకి ప్రోత్సాహం



## - యువత సద్వినియోగం చేసుకుని ముందుకు వెళ్ళాలి
## - సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల అవగాహన సెల్ ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు
## - రావులపాలెంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

కొత్తపేట, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 18 : సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల ఏర్పాటు ద్వారా యువత, మహిళలు ఉపాధి పొందాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. గురువారం రావులపాలెం ఎంపీడీవో కార్యాలయంలో స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల గైడెన్స్ సెల్ ల ప్రారంభ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. సమాజమే దేవాలయంగా భావించి సామాన్యులకు పట్టెడన్నం, పక్కా ఇల్లు, జనతా వస్త్రాలు అందించిన మహోన్నత నాయకుడు ఎన్టీ రామారావని కీర్తించారు. ఏడేళ్ల తన పాలనా కాలంలో కాంగ్రెస్ కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగిన తీరు అనితర సాధ్యమన్నారు. బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు,మహిళలకు ఆస్తి హక్కు ఇచ్చిన ఘనత ఆయనదేనన్నారు. అటువంటి మహనీయుని విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం మనందరి అదృష్టమన్నారు. తరువాత సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల గైడెన్స్ సెల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పరిశ్రమల ఏర్పాటు ద్వారా పారిశ్రామికవేత్తగా ఎదగాలనుకుంటున్న యువత, మహిళలు పరిశ్రమల ఏర్పాటు గురించి అన్ని అంశాలను ఈ కార్యాలయంలో తెలుసుకోవచ్చన్నారు. కొబ్బరి,అరటి మొదలైన పంటల ఉప ఉత్పత్తులను ఎలా తయారుచేయవచ్చు, ఇతర రకాల పరిశ్రమల ఏర్పాటుకు ఏ విధమైన అవకాశాలు ఉన్నాయనే సమాచారం ఈ గైడెన్స్ సెల్ అందిస్తుందన్నారు. యువతగానీ, డ్వాక్రా గ్రూపులో ఉన్న మహిళ కానీ ఆమె కుటుంబ సభ్యులుగానీ, మరెవరైనాగానీ పారిశ్రామికవేత్తగా ఎదగాలనుకుంటే ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలి, లోను ఎక్కడ లభిస్తుంది, అనుమతులు ఎలా వస్తాయి, సబ్సిడీ ఎలా వస్తుంది అనే అంశాలపై గైడెన్స్ ఈ కార్యాలయంలో అందిస్తారని తెలిపారు. ముందుగా 50 నుంచి వంద మంది పారిశ్రామికవేత్తలను అయినా తయారుచేయాలనే లక్ష్యంతో రుణాలు అందించాలని బ్యాంకువారిని కోరడం జరిగిందన్నారు. తద్వారా అధిక సంఖ్యలో పారిశ్రామికవేత్తలను రూపొందించడానికి కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలోని యువత, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం ఆయన రావులపాలెం జూనియర్ కళాశాలలో విద్యార్థినుల కోసం నూతనంగా నిర్మించిన టాయిలెట్లను ప్రారంభించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని అత్యధికంగా విద్యార్థుల సంఖ్య ఉన్నది రావులపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే అన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. కూటమి అధికారంలోకి రాగానే జూనియర్ కళాశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి కిట్లను అందజేసిందని తెలిపారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉందో?... ప్రభుత్వం ఇచ్చిన దుస్తులు, షూస్ నాణ్యత ఎలా ఉన్నాయో? విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తదనంతరం రావులపాలెం కొత్తకాలనీలో మహిళ



సాధికారతా కార్యాలయంలో ఏర్పాటు చేసిన జెండర్ రిసోర్స్ సెంటర్ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్ రాజు, పాలూరి సత్యానందం, జక్కంపూడి బాలాజీ, కొప్పిశెట్టి ప్రసాద్ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# దేశంలో ఫాసిస్టు ప్రమాదాన్ని ముందుగానే గుర్తించిన కామ్రేడ్ వినోద్ మిశ్రా

యు. కొత్తపల్లి, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 18 : యు.కొత్తపల్లి మండలం యండపల్లి గ్రామంలో సిపిఐ (యమ్.యల్) లిబరేషన్ పార్టీ దివంగత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వినోద్ మిశ్రా 27వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి సిపిఐ (యమ్.యల్) లిబరేషన్, మహిళా సంఘం (ఐప్వా) జిల్లా అధ్యక్షురాలు కామ్రేడ్ ఎస్.అప్పలరాజు, రాష్ట్ర కమిటి సభ్యుడు కామ్రేడ్ గొడుగు సత్యనారాయణ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ ప్రతిజ్ఞను చదివి వినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ వినోద్ మిశ్రా భారత ప్రజాస్వామ్యానికి బి.జె.పి %-% ఆర్.ఎస్.ఎస్ ఫాసిస్టు ప్రమాదాన్ని ముందుగానే అంటే 90వ దశకంలోనే గుర్తించి దేశ ప్రజానీకానికి, ప్రజాస్వామ్య శక్తులకు తన ఉపన్యాసాల, వ్యాసాలు ద్వారా హెచ్చరించారని అన్నారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ భక్తి పేరుతో ఉన్మాదాన్ని రెచ్చగొట్టి,



ప్రజల మధ్య గందరగోళాన్ని సృష్టిస్తుందని అన్నారు. ఈ ఉన్మాద దాడులను అన్ని వర్గాల ప్రజలు, ప్రజా స్వామికవాదులు ఐక్యంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యమ్.గౌరమ్మ, సత్యవతి, రాజు, పెద్ద, నల్లబాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# అగ్నికుల క్షత్రియులకు తెదేపా పార్టీ ఎప్పుడు అండగా ఉంటుంది

కొత్తపేట, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 18 : తెలుగుదేశం ఆవిర్భావం నుంచి అగ్నికుల క్షత్రియులకు, పార్టీకి అవినాభావ సంబంధం ఉందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. గురువారం రావులపాలెం క్యాంప్ కార్యాలయంలో జిల్లా అగ్నికుల క్షత్రియ నాయకులు ఎమ్మెల్యేని కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అగ్నికుల క్షత్రియులకు తెదేపా ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. వాడపల్లి ఆలయం వద్ద పినపోతు గజేంద్రుడు విగ్రహ ఏర్పాటు జరుగుతుందన్నారు. దేవస్థానం పాలకమండలిలో అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన మసకపల్లి త్రిమూర్తులును ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించిన ముఖ్యమంత్రికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. వాడపల్లి ఆలయ పాలకమండలిలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి సభ్యులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. దానితో హోంమంత్రి అనిత సూచించిన మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన అప్పల నరసకు స్థానం లభించిందని తెలిపారు. వాడపల్లి దేవాలయాన్ని నిర్మించిన పినపోతు గజేంద్రుడు మన నియోజకవర్గంలోని అగ్నికుల క్షత్రియులు కావడంతో మన నియోజకవర్గంలో సైతం ఆ సామాజిక వర్గానికి ప్రాధాన్యత దక్కాలని తాను ముఖ్యమంత్రి చంద్రబాబుకి తెలియజేయడం జరిగిందని, ఆయన సానుకూలంగా స్పందించారని, వెంటనే మసకపల్లి త్రిమూర్తులుకు పాలక మండలిలో ప్రత్యేక ఆహ్వానితులుగా స్థానం కల్పిస్తూ జీవో ఇవ్వడం జరిగిందన్నారు. మొంథా తుఫాను సమయంలో సైతం జిల్లాలో 28వేల మందికి 50కేజీల బియ్యం 6రకాల నిత్యవసర సరుకులను అందజేశారని తెలిపారు. వేట నిషేధం సమయంలో ఇచ్చే ఆర్థిక సాయం సైతం రూ.20వేలకు పెంచడం జరిగిందన్నారు. అంతర్వేది ఆలయానికి సంబంధించిన అంశాన్ని సైతం దేవాదాయ శాఖ మంత్రి వాడపల్లిలో పర్యటించినప్పుడు ఆయన దృష్టికి తీసుకువెళ్ళామని అగ్నికుల క్షత్రియ సామాజిక వర్గ నేతలతో అన్నారు



# అట్టహాసంగా హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ చేతుల మీదగా "సెకండ్ స్కిన్ మేకప్ స్టూడియో & అకాడెమీ" ప్రారంభం

హైదరాబాద్, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 18 : టాలీవుడ్ నుండి బాలీవుడ్ వరకు ఎందరో హీరోయిన్ లకు వివిధ సినిమాలలో మేకప్ వేస్తూ వచ్చిన ప్రముఖ మేకప్ మాన్ కడాలి చక్రవర్తి(చక్రి) హైదరాబాద్ లోని పంజాగుట్టలో నూతనంగా "సెకండ్ స్కిన్ మేకప్ స్టూడియో %d% అకాడెమీ" ప్రారంభించడం జరిగింది. గతంలో రకుల్ ప్రీత్ సింగ్, తమన్నా, కృతిశెట్టి వంటి ఎందరో స్టార్ హీరోయిన్లకు మేకప్ మాన్ గా పనిచేసిన చక్రి తానే సొంతంగా ప్రారంభించిన ఈ నూతన మేకప్ స్టూడియోను ప్రముఖ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ చేతుల మీదగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ "అందరికీ నమస్కారం. ఈరోజు నాకు చాలా సంతోషంగా ఉంది. నాతో కొన్నేళ్లుగా ఉంటూ పనిచేసిన సోదర సమానులు చక్రి అన్న సెకండ్ స్కిన్ మేకప్ స్టూడియో %d% అకాడమీ పేరిట తన సొంత మేకప్ స్టూడియోను ప్రారంభించారు. నా తొలి చిత్రం నుండి సుమారు 8 సంవత్సరాల పాటు మీరు చూసిన అన్ని సినిమాలకు నాకు మేకప్ చేసింది చక్రి అన్ననే. తను సొంతంగా ఒక మేకప్ అకాడమీ ప్రారంభించడం అనేది ఆయన కల. నేడు ఆ కల నెరవేరింది. భవిష్యత్తులో కూడా ఆయన ఎటువంటి బ్రాంచీలు మరెన్నో ప్రారంభించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. నాకు తెలుగు భాష ఇంతగా రావడానికి కారణం చక్రి అన్న. ఆయనకు మేకప్ పట్ల ఉన్న నాలెడ్జ్ తో ఆయన మరింత ముందుకు వెళ్తారని అర్థమవుతుంది" అన్నారు. ఈ సందర్భంగా మీడియా వారు అడిగిన ప్రశ్నలకు రకుల్ ప్రీత్ సింగ్ సమాధానం ఇస్తూ "ఇటీవల కాలంలో తెలుగు సినిమాలు చేయకపోవడం వల్ల నేను తెలుగు సినిమాలను, తెలుగువారిని ఎంతగానో మిస్ అవుతున్నాను. తప్పకుండా నేను తెలుగులో సినిమాలు చేస్తాను. నాకు తొలివిజయం అందించింది తెలుగు సినిమానే. నన్ను



తెలుగు ప్రజలు అంతగా ఆదరించారు. ఒక చక్కటి కథ కోసం ఎదురుచూస్తున్నాను. నాకు మంచి తెలుగు కథ రావాలని నా అభిమానులంతా నాకోసం ప్రార్థించండి. హైదరాబాద్ లో ఉండి షూటింగ్ చేయాలని ఎంతోకొరికగా ఉంది. ప్రస్తుతం కథలు వింటున్నాను. మంచి కథ కోసం ఎదురుచూస్తున్నాను. తెలుగులో బాహుబలి వంటి సినిమా చేయాలని నా కోరిక. బోయపాటి శ్రీను గారి దర్శకత్వంలో నేను గతంలో రెండు సినిమాలలో చేశాను. వారి మాస్ డైరెక్షన్ నాకు చాలా ఇష్టం. అఖండ తాండవం చిత్ర విజయానికి గాను బోయపాటి, బాలకృష్ణలకు నా శుభాకాంక్షలు" అన్నారు. కడాలి చక్రవర్తి మాట్లాడుతూ "ఈ కార్యక్రమానికి వచ్చిన అందరికీ నా ధన్యవాదాలు. సాయం చేయడానికి ఎంతోమంది ఉంటారు కానీ రకుల్ ప్రీత్ ఇంకా ముందుంటారు. 10 సంవత్సరాల క్రితం ఎలా ఉన్నారో ఇప్పుడు కూడా అలాగే ఉన్నారు. ఆమెతో పని చేసేవారు అందరూ బాగుండాలని కుటుంబ సభ్యులు లాగా చూసుకుంటారు. టాలీవుడ్ లో పనిచేసిన అన్ని సినిమాలకు రకుల్ కి నేనే మేకప్ చేశాను. స్టాఫ్ ను ఆమె మార్చరు, కుటుంబ సభ్యుల కలపకుంటారు. మేకప్ స్టూడియో మీ కల. ఆ కల నెరవేరడానికి నేను అండగా ఉంటాను. మేకప్ స్టూడియో ఆమె ఉత్సాహంగా ముందుకు వచ్చారు. మరొకసారి రకుల్ ప్రీత్ సింగ్ కి నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను" అన్నారు. హైదరాబాద్ పంజాగుట్టలోని హిందీనగర్ ద్వారకాపురిలో ఎస్టీమ్ డైమండ్ నందు నూతనంగా ఈ సెకండ్ స్కిన్ మేకప్ స్టూడియో %d% అకాడమీ ప్రారంభించడం జరిగింది.






## స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి వీరాభిమాని ఎన్టీఆర్ రాజు పాడె మోసిన నందమూరి కుటుంబ సభ్యులు నందమూరి రామకృష్ణ, నందమూరి మోహనకృష్ణ



హైదరాబాద్, సింహగర్జన ప్రతినిధి, డిసెంబర్ 18 : స్వర్గీయ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) వీరాభిమాని, అందరితో 'ఎన్టీఆర్ రాజు'గా పిలిపించుకునే రామచంద్ర రాజు మృతి పట్ల పలువురు ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. గురువారం ఆయన భౌతికకాయానికి నందమూరి రామకృష్ణ, నందమూరి మోహన్ రూప, నందమూరి చైతన్య కృష్ణ, నందమూరి కుటుంబ సభ్యులు, శాప్ ఛైర్మన్ రవి నాయుడు, యాదవ్ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, తిరుపతి టౌన్ బ్యాంక్ మాజీ ఛైర్మన్, ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి, మురళి, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, శ్రీనాథ్, ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్, అడిషనల్ ఈవో అంకం చౌదరి, పలువురు రాజకీయ ప్రముఖులు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నందమూరి కుటుంబ సభ్యులు, నాయకులు మాట్లాడుతూ రామచంద్ర రాజు అనే పేరు కంటే 'ఎన్టీఆర్ రాజు'గానే ఆయన ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు. ఎన్టీఆర్ పట్ల ఆయన చూపిన అభిమానం వెలకట్టలేనిదని అన్నారు. అటువంటి వ్యక్తి నేడు మన మధ్య లేకపోవడం ఎన్టీఆర్ అభిమానులకు, తెలుగుదేశం పార్టీ శ్రేణులకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ రాజు టీటీడీ బోర్డు సభ్యులుగా చేసిన సేవలు వెలకట్టలేని కొనియాడారు. రెండు సార్లు టీటీడీ బోర్డు మెంబర్ గా ఉంది కూడా రూపాయి వేతనం తీసుకోకుండా ఆయన టీటీడీకు చేసిన సేవలు, భక్తులకు అందించిన సదుపాయాలు లెక్కలేనివి. నందమూరి తారక రామారావు ప్రతి సినిమా రీళ్ల బాక్స్ లను స్వామి వారి వద్ద ఉంచి ప్రత్యేక పూజలు చేసేవారనీ ఈ సందర్భంగా ఆయన అభిమానాన్ని స్మృతించుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

Published and Owned by Yandra Sri Veera Venkata Suneel Kumar, Door No : 14-1-52, Beside Union Bank of India, Main Road, Pithapuram, Kakinada District, AP, Pin : 533450. Cell - 9966655091. Registration No : AP-03-0000025, Email ID : kumarjournalist555@gmail.com, Editor : Dr Suneelkumar Yandra, Chief Editor : Maddirala Roja, www.simhagarjana.com


Organising By
Cinetaria FOUNDATION
Supporting By
FIT INDIA
HCG
HYDERABAD CYCLISTS GROUP
SAVE SMALL BUDGET CINEMA
NOW OR NEVER
VOICE FOR SAVE THE MOVIE
VOICE FOR KILL PIRACY
support a cause
Participate & Get T-Shirt & Cap
Participation Certificate
For Free Registration: 87122 17555 / 9885440308
సంతోషం
బాక్సాఫీస్ సినిమా
A COMPREHENSIVE TELUGU CINEMA DAILY
చలన చిత్రం
Tollywood Digital Magazine
METRO TV
BHARI's సిల్వర్ స్క్రీన్
సింహగర్జన
www.simhagarjana.com
విజయ చిత్ర
మా సినిమా ముచ్చట్లు
Media South